క్లుప్తంగా

భూమిని సంరక్షించుకోవాలి



జలుమూరు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

జలుమూరు: భూమిని కాపాడుకునే భాద్యత అందరిపై ఉందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. తిమడాం రైతు భరోసా కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వ ర్యంలో ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సవం మం గళవారం నిర్వహించారు. భూమి తన స్వభావం కోల్పోకుండా సేంద్రియ ఎరువులు వాడాలన్నారు. ఎంపీపీ వాన గోపి, ఏడీ రవీం ద్రభారతి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, ఏఓ కె.సురేష్ కుమార్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాము, అల్లాడ సొసైటీ అధ్యక్షుడు ఎం.శ్యామలరావు, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, సర్పంచ్ సత్యవతమ్మ, ఎంపీటీసీ సభ్యుడు అసిరినాయుడు పాల్గొన్నారు.

ఆమదాలవలస రూరల్: భూమిని సంరక్షిం చాలని ఏఓ మెట్ట మోహన్‌రావు అన్నారు. ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సవం సందర్భంగా దూసి రైతు భరోసా కేంద్రం వద్ద మంగళ వారం అవగాహన సదస్సు నిర్వహించారు. కొందరు రైతులు అవగాహన లేక రసాయనిక ఎరువులు, పురుగుల మందులు అధికంగా వాడటం వల్ల భూసారం తగ్గిపోతుందన్నారు. ఏఈఓ రమణమూర్తి, వీఏఏ టి.అలేఖ్య, రైతులు పాల్గొన్నారు.

ఎల్.ఎన్.పేట: భూమిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచే బాధ్యతను తీసుకో వాలని లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్, దివ్యాం గ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం.కె.మిశ్రో కోరారు. ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సం సందర్భంగా మామిడి మొక్కలను పంపిణీ చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

మెళియాపుట్టి: ఎటువంటి తారతమ్యాలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని, వాటిని ప్రజలకు అందించే క్రమంలో ప్రజామన్ననలు పొందాలని వైఎ స్సార్‌సీపీ మండల నాయకుడు ఉదయ్‌కు మార్ అన్నారు. ఎంపీడీఓ చంద్రకుమారి ఆధ్వ ర్యంలో సచివాలయ సిబ్బంది, గ్రామ వలం టీర్లు, ఏఎన్ఎంలు, పలువురు అధికారులకు నిర్వహిస్తున్న రెండో రోజు శిక్షణ కార్యక్రమా నికి హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాల్సిన పూర్తిబాధ్యత గ్రామ వాలంటీర్లు, అధికారులపై ఉందన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి

నరసన్నపేట: జగనన్న లేఅవుట్లలో ఇళ్లు మం జూరైన లబ్ధిదారులు సంక్రాంతిలోగా పనులు పూర్తిచేయాలని ఎంపీడీఓ బి.మధుసూదన రావు సూచించారు. స్థానిక పంచాయతీ కార్యా లయంలో హౌసింగ్ లబ్ధిదారులతో మంగళ వారం సమావేశం నిర్వహించారు. ఇళ్ల స్థలం పొందిన వారిలో కొందరు ఇప్పటికీ పునా దులు వేయలేదని, మరి కొందరు పునాదులు వేసి వదిలేశారన్నారు. ఇలా మధ్యలోనే వది లేస్తే ఇచ్చిన ఇళ్ల స్థలాలు రద్దు చేసే అవకాశం ఉందన్నారు. హౌసింగ్ ఏఈ శంకరరావు మాట్లాడుతూ ఇప్పటివరకు ఇళ్ల నిర్మాణం చేప ట్టిన వారికి బిల్లులు అందజేశామరు. ఇన్‌చార్జి ఈఓ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

బంగారమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

ఎల్.ఎన్.పేట: మండలంలోని లక్ష్మీనర్సుపేట గ్రామంలో వంశధార నదీ తీరంలో ఉన్న బం గారమ్మ తల్లికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం కావటంతో బం గారమ్మతల్లికి పుష్పయాగం చేశారు. గ్రామా నికి చెందిన బంగారు సంతోషి సంస్థల సభ్యులు వైశ్యరాజు చంద్రశేఖరరాజు (పొట్టి రాజు), పాండురంగనాథ రాజు, శ్రీనివా సరాజు ఆధ్వర్యంలో భక్తులకు అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు.

కులగణనతో సామాజిక సుస్థిరత



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రవిసుధాకర్

ఆమదాలవలస: రాష్ట్ర ప్రజల సామాజిక సుస్థిర తకు కులగణన దోహదపడుతుందని ఆమదా లవలస మున్సిపల్ కమిషనర్ ఎం.రవిసుధా కర్ అన్నారు. మంగళవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్, తహసీ ల్దార్ల అధ్యక్షతన కులగణన సర్వే రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లా డుతూ ప్రజా అభివృద్ధిలో కులగణన ముఖ్య భూమిక వహిస్తుందన్నారు. సర్వే చేసేటప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలను సిబ్బందికి వివరిం చారు. ఇంటింటికీ వచ్చే సచివాలయ సిబ్బం దికి ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్ర మంలో తహసీల్దార్ ఎం.గణపతిరావు, వైఎ స్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, నాయకులు డి.శ్యామలరావు, ఎ.ఉమామ హేశ్వరరావు, జె.కె.వెంకటేశ్వరరావు, ఎస్.కా మేశ్వరరావు, కె.రామకృష్ణ పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికం

- శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం
- గడపకుగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన



బూర్జ మండలం అయ్యవారిపేటలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

సరుబుజ్జిలి: అర్హతే ప్రామాణికంగా సీఎం వైఎస్ జగ న్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తు న్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం స్పష్టంచేశారు. బూర్జ మండలంలోని అయ్యవారిపేట, నీలకం ఠాపురం గ్రామాల్లో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇం టింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథ కాల లబ్ధి బుక్‌లెట్లను లబ్ధిదారులకు అందించారు. ఇప్పటివరకు అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. పథకాలు అమలుతీరుపై ఆరా తీశారు. సమస్యలు ఉంటే వెంటనే తెలియజే యాలని కోరారు. అర్హత ఉండి పథకాలు అంద నివారి వివరాలు అందిస్తే మంజూరుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో సమ స్యలు ఉంటే తనకు తెలియజేస్తే పరిష్కరిస్తానని వెల్లడించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లోనూ ప్రజలంతా సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు. అన్నంపేట సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని స్పీకర్ నిర్వహించారు. అభివృ ద్ధి, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిం చారు. సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్ర మాల్లో మండల ప్రత్యేకాహ్వానితుడు కర్నేని నాగే శ్వరరావు, జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురం రామా రావు, టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, మండల సచివా లయాల కో ఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు, స్థానిక సర్పంచ్ ఇప్పలిసిమ్మయ్య, వైఎస్సార్‌సీపీ నాయ కులు శ్రీరాములు, శ్రీను, నర్సింహమూర్తి, రామి నాయుడు, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆఫ్‌లైన్‌లో ధాన్యం కొనుగోలు



జలుమూరు: అల్లాడపేట వద్ద వాహనాలకు ధాన్యాన్ని లోడింగ్ చేస్తున్న రైతులు, కూలీలు



కొత్తూరు: కుంచాలపేట రైస్ మిల్లుకు రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఏఓ

జలుమూరు: మండల పరిధిలో 24 రైతు భరోసా కేం ద్రాల్లో మంగళవారం ఆఫ్‌లైన్‌లో ధాన్యం కొనుగోలు చేయడంతోపాటు రైస్ మిల్లులకు వాహనాలతో తర లించారు. మిచాంగ్ తుఫాన్ నేపథ్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామాల్లో మంగళవారం కూడా ధాన్యం కొనుగోలు చేశారు. ఇప్పటివరకు 650 క్వింటాళ్ల ధాన్యాన్ని గత మూడు రోజులుగా కొనుగోలు చేసి మిల్లులకు రవాణా చేసి నట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. రోడ్లుపై ఉన్న ధాన్యంతోపాటు కల్లాలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి వాహనాలతో రైస్ మిల్లు లకు రవాణా చేస్తున్నామన్నారు.

1,200 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు

కొత్తూరు: మండలంలో సుమారు 1,200 క్వింటాళ్ల ధాన్యాన్ని ఆఫ్‌లైన్‌లో కొనుగోలు చేసినట్లు ఏఓ ఎన్. శ్రీనివాసరావు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కుంచాలపేటలోని రైస్ మిల్లుకు పంపిం చారు.

అభినందన..



తులసీదాస్, కొండయ్యలను అభినందిస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు

సారవకోట: మండలంలోని బుడితి గ్రామానికి చెం దిన నక్క తులసీదాస్‌ను వైఎస్సార్‌సీపీ కార్యాల యంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అభి నందించారు. లైవ్ స్టాక్ డవలప్‌మెంట్ అసోసియే షన్ అధ్యక్షుడిగా తులసీదాస్ నియామకం కావడం తో మంగళవారం సత్కరించారు. అలాగే జలు మూరు మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడిగా నియామక మైనన బొంగు కొండయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, వైస్ ఎంపీపీ గుణుపురం రామా రావు, పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, సర్పం చ్‌లు బాడాన కృష్ణారావు, కె.శంకరబాబు, కె.బా బూరావు, పార్టీ నాయకులు యాళ్ల శ్యామసుంద రరావు, మెండ రామకృష్ణ, రావాడ భాస్కరరావు, గొర్లె ఢిల్లీరావు, చిట్టియ్య తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అందుబాటులో ఉండాలి



ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: జిల్లాకు తుఫాన్ ప్రభావం అధికంగా ఉందని వాతావరణశాఖ హెచ్చరికలతో అధికా రులు ప్రజలకు అందుబాటులో ఉండాలని పాతప ట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి సూచించారు. మంగళ వారం పాతపట్నంలోని తన క్యాంప్ కార్యాలయం లో స్థానిక విలేకరులతో మాట్లాడారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించి క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేయాలన్నారు. ప్రజలకు సహాయం అందించే విష యంలో రెవెన్యూశాఖ అధికారులు, గ్రామ సచివాల యాల ఉద్యోగులు అందుబాటులో ఉండాలన్నారు.

గ్రామాల్లో పర్యటించాలి..

పాతపట్నం మండలంలో మిచాంగ్ తుఫాన్ పట్ల రెవెన్యూ, సచివాలయ సిబ్బంది అప్రమత్తంగా ఉం డాలని తహసీల్దార్ కె.రవిచంద్ర సూచిం చారు. తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. వీఆర్వోలందరూ ఆయా గ్రామాల్లో పర్య టించి ఎప్పటికప్పుడు సమాచారం అందించాల న్నారు. రైతులు పంటకోతను వాయిదా వేసుకోవాల న్నారు. డీటీ బి.ప్రసాదరావు, సీఎస్‌డీటీ భీమా రావు, సర్వేయర్ రామగణపతి, ఆర్ఐ భువన్ కుమార్, వీఆర్వోలు పాల్గొన్నారు.

వెంకటాపురంలో వైద్య శిబిరం



రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

జలుమూరు: మిచాంగ్ తుఫాన్ నేపథ్యంలో మండలంలోని వెంకటాపురంలో మంగళవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జలుమూరు ప్రభుత్వ ఆస్పత్రి మెడికల్ అధికారి తాడేల శ్రీకాంత్, వైద్య సిబ్బంది రోగులకు వైద్య పరీ క్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పం పిణీ చేశారు. వర్షాలు కురుస్తున్నందున వేడి నీరు, ఆహారం తీసుకోవాలన్నారు. సీహెచ్ఓ పద్మావతి, హెచ్ఎస్ యు.చిన్నరాజులు, రమ్య, నాగమణి, చిన్నారావు పాల్గొన్నారు.

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత



పింఛన్ అందజేస్తున్న గ్రామ వలంటీర్ ప్రభాకరరావు

జలుమూరు: మండలంలోని అల్లాడ గ్రామానికి చెందిన చౌత అమ్మడమ్మకు రాగోలు జెమ్స్ ఆస్పత్రిలో గుండె ఆపరేషన్ అయింది. 20 రోజులుగా అక్కడే చికిత్స పొందుతుంది. గ్రామ వలంటీర్ దామోదర ప్రభాక రరావు మంగళవారం సుమారు 35 కిలో మీటర్ల దూరం వెళ్లి అమ్మడమ్మకు వృద్ధాప్య పింఛన్ అందజేశారు.

కస్టమ్స్ ఇన్‌స్పెక్టర్‌గా గోకర్ణపల్లి యువకుడు



తమ్మినేని అభిషేక్

పొందూరు: మండలంలోని గోకర్ణపల్లి గ్రామా నికి చెందిన తమ్మినేని అభిషేక్ అనే యువ కుడు ఎస్ఎస్‌సీ సీజీఎల్–2023లో ఆల్ ఇండియా 652 ర్యాంకు సాధించి కస్టమ్స్ ఇన్‌స్పెక్టర్ (ఎగ్జామినర్) పోస్టుకు ఎంపికయ్యాడు. ఈయన ప్రస్తుతం ఎస్ ఎస్‌సీ సీజీఎల్–2022లో కాగ్ ఆడిటర్‌గా ఎంపికై విజయవాడలో పని చేస్తున్నారు. యువకుని తండ్రి వాసుదేవరావు ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నారు. ఈయన విజయానికి గ్రామ స్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చివరి ప్రయత్నం



కొత్తూరు: పత్తి బస్తాలు తడవకుండా టార్పాలిన్లు కప్పిన రైతు



కొత్తూరు: వర్షాలకు దెబ్బతిన్న పత్తిపంట



కొత్తూరు: కూర్మదాసుపురంలో ధాన్యం రాశులపై టార్పాలిన్లు కప్పిన రైతులు



ఆమదాలవలస రూరల్: దూసిలో వరి బస్తాలపై పరదాలు కప్పిన రైతులు



సారవకోట: ధాన్యం బస్తాలపై టార్పాలిన్లు కప్పిన రైతులు



సరుబుజ్జిలి: తురకపేట వద్ద తడిచిన వరి ఓవులు

మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో వర్షం పడటంతో రైతులు వరి పంటను దక్కిం చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వరి పంటను యంత్రాల ద్వారా నూర్పిడి చేయడంతో వాటిని పొలాల్లోనే అరబెట్టేందుకు ఇదివరకే సిద్ధం చేశారు. ధాన్యాన్ని బస్తాల్లో వేసి, వర్షానికి తడవకుండా పరదాలు కప్పి ఉం చారు.

– సాక్షి నెట్‌వర్క్

ప్రతి ధాన్యం గింజా కొనుగోలు చేస్తాం



జలుమూరు: తిమడాంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

సరుబుజ్జిలి: జలుమూరు: సీఎం వైఎస్ జగ న్మోహన్‌రెడ్డి రైతు పక్షపాతి అని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. తిమడాం రైతు భరోసా కేంద్రంలో అల్లాడ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. మిచాంగ్ తుఫాన్ వల్ల రైతులు నష్టపోకుండా ఉం డేందుకు ఆఫ్‌లైన్‌లో ధాన్యం కొనుగోలు చేస్తున్నా మన్నారు. వర్షాలకు ధాన్యం తడిచినా వాటిని కొనుగోలు చేసేందుకు ప్రత్యేకమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎంపీపీ వాన గోపి, ఏడీ రవీంద్రభారతి వైస్ ఎంపీపీ తంగి మురళీకృ ష్ణ, ఏఓ కె.సురేష్, అల్లాడ సొసైటీ అధ్యక్షుడు ఎం .శ్యామలరావు, పార్టీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, స్థానిక సర్పంచ్ వెలమల సత్యవ తమ్మ, ఎంపీటీసీ వెలమల అసిరినాయుడు, స్థానిక నాయకులు మెండ గోవిందరావు, వెలమల మురళి, వి.దొరబాబు, మండల సలహా దారుడు పైడి విఠల్‌రావు, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, పి.తవిటినాయుడు, మెండ రవి కుమార్, పి.ముసలినాయుడు తదితరులు పాల్గొ న్నారు.

'ఆడుదాం ఆంధ్ర' కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు

మెళియాపుట్టి: గ్రామ సచివాలయాల పరిధిలో ప్రతి భావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తీసుకురా వడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం 'ఆడుదాం ఆం ధ్ర' క్రీడా పోటీలను ఈ నెల 15వ తేదీ నుంచి నిర్వ హించనుందని ఎంపీడీఓ చంద్రకుమారి, వైఎస్సార్ సీపీ నాయకుడు ఉదయ్‌కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఆడుదాం ఆంధ్ర కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించి, కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి పంపిణీ చేశారు. వీటిని గ్రామాల్లోని యువతకు అందజేసి అత్యధికంగా రిజిస్ట్రేషన్లు నమోదయ్యేలా చూడాల న్నారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మిం టన్ క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గెలు పొందినవారు రూ.2000 నుంచి రూ.2లక్షల వరకు ప్రైజ్‌మనీ గెలుచుకునే అవకాశం ఉందన్నారు. మం డల పరిపాలన అధికారి తిరుపతి పట్నాయక్ తదిత రులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం



అన్నంపేటలో గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

సరుబుజ్జిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొ చ్చిన గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామ స్వరాజ్యం సాకారమవుతోందని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. బూర్జ మండలంలో రూ.40 లక్షలతో నిర్మించిన అన్నంపేట గ్రామ సచి వాలయం భవనాన్ని స్పీకర్ మంగళవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య, వైద్యం, మౌలిక వసతులు కల్పించినప్పుడే సమాజం ప్రగతి పథంలో పయని స్తుందనే ముందు చూపుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు కర్నేని నాగేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జి పురం రామారావు, వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, పార్టీ మండల కన్వీనర్, రాష్ట్ర టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, సచివాలయం కో–ఆర్డినే టర్ గుమ్మడి రాంబాబు, సర్పంచ్ ఇప్పిలి సిమ్మన్న, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

అగ్రి ల్యాబ్‌లో ఉచితంగా నాణ్యతా పరీక్షలు



అగ్రి ల్యాబ్‌లో వేరుశనగ మొలక శాతం చూస్తున్న రైతు

నరసన్నపేట: స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అగ్రి ల్యాబ్‌లో రైతులు తీసుకువచ్చే శ్యాంపిల్స్‌ను ఉచితంగా పరీక్షలు చేసి నాణ్యతా ప్రమాణాలు తెలియజేస్తామని వ్యవసాయ శాఖ ఏడీ రవీంద్రభారతి మంగళవారం తెలిపారు. మండలంలోని జమ్ము గ్రామానికి చెం దిన రెడ్డి సతీష్, కొత్తరెడ్డి రామారావులు ఆర్‌బీకేల్లో కొనుగోలు చేసిన వేరుశనగ విత్తనాలు అగ్రి ల్యాబ్‌కు తీసుకువస్తే మొలక కట్టి నాణ్యతను సిబ్బంది వివరించారని ఏడీ తెలిపారు. దీనిని రైతులు వినియోగించుకోవాలన్నారు. రబీ సీజన్‌కు సబంధించి రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు తీసుకువచ్చి పరీక్షలు చేయించుకోవచ్చని తెలిపారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

సారవకోట: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తహసీల్దార్ హనుమంతరావు అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో బాల్య వివాహాల నివారణపై ఐసీడీఎస్, ఐసీడీపీఎస్ ఆధ్వర్యంలో మండల కమిటీ ప్రతినిధులు మంగళవారం సమా వేశం నిర్వహించారు. బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే అనర్థాలపై సచివాలయ సిబ్బంది, ఎం ఎస్‌కేలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ వలం టీర్లు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీఓ రాంబాబు, సీడీపీఓ హెచ్.కె. కామాక్షి, ఈఓపీఆర్డీ రేణుక, ఎంఈఓ ఎం .వి.రమణ, ఎంఎంఎస్ అధ్యక్షురాలు లక్ష్మి పాల్గొన్నారు.

బాలల రక్షణ అందరి బాధ్యత

జలుమూరు: బాలల రక్షణ అందరి బాధ్యత అని ఎంపీపీ వాన గోపి అన్నారు. మండల పరిషత్ సమావేశ మం దిరంలో స్త్రీ సంక్షేమ శాఖ–చైల్డ్‌లైన్ ఆధ్వ ర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమా వేశానికి హాజర య్యారు. బాలలను పనిలో పెట్టడం నేరమన్నారు. బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, వీటిపై గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. తహ సీల్దార్ బి.సత్యం, సీడీపీఓ హెచ్.కె.కామక్షి, పర్యవేక్ష కులు పైల సునీత పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిని పెంచాలి



రైతులతో మాట్లాడుతున్న ఏడీ కరుణాకరరావు

పాతపట్నం: పాడి పశువుల యాజమాన్యంలో కొత్త పద్ధతులు అవలంబించి తద్వారా పాల ఉత్పత్తిని పెంచుకోవాలని ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకరరావు సూచించారు. మండలంలోని సీది గ్రామంలో పశు విజ్ఞాన బడి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిం చారు. శాస్త్రీయ పద్ధతులు ఎప్పటికప్పుడు పశువై ద్యాధికారుల ద్వారా తెలుసుకోవాలన్నారు. చూడు పశువుల పోషణ, కృత్రియ గర్భాధారణ, పశుగ్రా సాల ప్రాముఖ్యత, దూడల పోషణలో యాజ మాన్య పద్ధతులు, వ్యాధి నిరోధక టీకాలతోపాటు పలు అంశాలను పాడి రైతులకు వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పశుసంవర్ధకశాఖ పథ కాల గురించి తెలియజేశారు.

సమగ్రంగా కులగణన

ఎల్.ఎన్.పేట: కుల గణన సర్వే సమగ్రంగా జర గాలని మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామా రావు, జెడ్పీటీసీ సభ్యుడుర కిలారి త్రినాథులు అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో కుల సంఘాల పెద్దలు, నాయకులతో మంగళ వారం కులగణనపై నిర్వహించిన ప్రత్యేక సమావే శంలో మాట్లాడారు. సర్వే చేసేందుకు వచ్చిన సిబ్బందికి ప్రతీ ఒక్కరు సహకరించాలని ఎంపీడీఓ ఆర్.కాశీప్రసాద్ కోరా రు. లోచర్ల మల్లేశ్వరావు, పం చాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.